వివేకానంద సైనికులుగా యువత మారాలి

● గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



వివేకానంద విగ్రహానికి హారతి ఇస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానంద హైదరాబాద్ పర్యటన సనాతన ధర్మ చరిత్రలో, రామకృష్ణ మిషన్ చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గురువారం సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్‌లోని స్వామి వివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎస్వీఐటీ)లో మహబూబ్ కాలేజ్ ఎడ్యుకేషన్ సొసైటీ, రామకృష్ణ మఠం సంయుక్తంగా నిర్వహించిన యూత్ కన్వెన్షన్‌లో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామి వివేకానంద 1893 ఫిబ్రవరి 13న తన జీవితంలో తొలిసారిగా ఓ బహిరంగ సభను ఉద్దేశించి సికింద్రాబాద్ మహబూబ్ కాలేజ్ ప్రాంగణంలో ప్రసంగించారని గుర్తుచేశారు. అమెరికాలోని చికాగోలో జరిగిన విశ్వమత సభలో స్వామి వివేకానంద ప్రసంగానికి నాంది మహబూబ్ కాలేజీలో చేసిన ప్రసంగమని, చికాగో ప్రసంగంలో వేదాలు, పురాణాలు, అనుష్ఠాన వేదాంతం గురించి వివేకానంద చెప్పారన్నారు. ఇనుప కండలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం కలిగిన యువత భారత్‌ను విశ్వగురువుగా చేయగలదని గవర్నర్ ధీమా వ్యక్తం చేశారు. యువత స్వామి వివేకానంద సైనికులుగా మారి ఆయన కలలను సాకారం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద మాట్లాడుతూ.. వివేకానంద బోధనలతో ఆత్మవిశ్వాసం, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తి పెరుగుతుందన్నారు. ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బోల్టన్ స్కూల్ చైర్మన్ రవింద్రనాథ్, మహబూబ్ కాలేజ్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పీఎల్ శ్రీనివాస్, సభ్యులు డాక్టర్ ప్రేమ్ నారాయణ్, నరేష్ యాదవ్, భగవత్ వారణాసి, వినోద్ కుమార్, రామకృష్ణ మఠం స్వాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.18, బెండకాయ రూ.35, పచ్చి మిర్చి రూ.28, బజ్జి మిర్చి రూ.18, కాకరకాయ రూ.32, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.09, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.17, గోబి పువ్వు రూ.18, దొండకాయ రూ.35, చిక్కుడు కాయ రూ.28, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.17, క్యాప్సికం రూ.28, ఆలుగడ్డ రూ.22, కీర రూ.18, దోసకాయ రూ.21, సొరకాయ రూ.10, పొట్లకాయ రూ.18, కంద రూ.60, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.29, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-10, చామగడ్డ రూ.45, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.23, గుమ్మడికాయ రూ.13, నిమ్మకాయలు రూ.20-30, మునగ కాయలు రూ.08-10, పచ్చిబఠాణి రూ.28, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.200, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.65, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.60, పల్లికాయ రూ.55, లోబా రూ.18, ఆకాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్ సెక్షన్ పరిధిలో సమ్మర్ యాక్షన్‌లో భాగంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వాణి తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు గోకుల్ ప్లాట్స్, కేపీహెచ్‌బీ ఆరోఫేజ్, భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-2, వసంతనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

మహిళ మృతి కేసు దర్యాప్తు చేస్తున్నాం : ఏసీపీ



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ శ్రీనివాసరావు, చిత్రంలో ఎస్‌హెచ్‌వో రాజేష్

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మూసాపేట్ మెట్రోస్టేషన్ వద్ద 11న రాత్రి మమత (17) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. మృతురాలి కుటుంబ సభ్యుల ఆరోపణలను పరిగణలోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నామని కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు కూకట్‌పల్లి ఎస్‌హెచ్‌వో రాజేష్‌తో కలిసి గురువారం మీడియాతో మాట్లాడారు. మూసాపేట్ అంజయ్య నగర్‌లో ప్యాకింగ్ ఫ్యాక్టరీలో మమత పనిచేస్తూ మూడు రోజులుగా తన స్నేహితుల ఇంట్లోనే ఉండేది. చనిపోయే రోజు కూడా తల్లికి ఫోన్‌చేసింది. రాత్రి 11 గంటల తర్వాత స్నేహితుడితో కలిసి స్కూటీపై మూసాపేట్ నుంచి కూకట్‌పల్లి వైపు వెళుతుండగా ప్రమాదం జరిగింది. కంపెనీ యజమాని మైనర్లను మద్యానికి బానిసలుగా మార్చి పనులు చేయించుకుంటున్నారని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపించారు. సీసీ ఫుటేజీ ఆధారంగా ప్రమాదానికి గల వాహనం సిమెంట్ లారీగా గుర్తించామని, లారీ డీ కొని వెనక టైరు కింద పడిపోవడంతో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండగా.. స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ చనిపోయిందని ఏసీపీ తెలిపారు. సదరు కంపెనీ యజమాని బీర్లు తాగిస్తూ చిందులు వేస్తున్న వీడియో కూడా బయట పడిందన్నారు. అతడిపై లోతైన విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఏసీపీ వివరించారు.

జీబ్రాలైన్లు, సిగ్నళ్లు ఏర్పాటు చేయాలి

ఓల్డుబోయినపల్లి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): ఎంఎంఆర్ గార్డెన్ వద్ద రోడ్డు దాటాలంటే భయంగా ఉందని ఓల్డుబోయినపల్లి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓల్డుబోయినపల్లిలోని ఆర్ఆర్‌నగర్, పలు ప్రాంతాల నుంచి వందలాది మంది విద్యార్థులు, కార్మికులు, వ్యాపారులు, ఉద్యోగులు మేడ్చల్ వెళ్లేందుకు రోడ్డు దాటాల్సి ఉంటుంది. ఇది హైవే కావడంతో భారీ వాహనాలు, బస్సులు రాకపోకలు సాగిస్తుండటంతో రోడ్డు దాటలేని పరిస్థితి నెలకొందని స్థానికులు తెలిపారు. గతంలో ఇక్కడ కొందరు పాదాచారులు రోడ్డు ప్రమాదానికి గురై గాయాలపాలయ్యారని వారు గుర్తు చేశారు. రోడ్డు దాటే ప్రతిసారి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని దాటాల్సి వస్తోందని స్థానికులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు దాటేందుకు జీబ్రా లైన్లు, సిగ్నల్ లైట్లు, ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రేపు హరిహర క్షేత్రంలో గురుదత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ



సిద్ధంచేసిన గురుదత్తాత్రేయ స్వామి విగ్రహం

ఫతేనగర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్‌నగర్ హరిహర క్షేత్రంలో 15న త్రిమూర్తి స్వరూప గురు దత్తాత్రేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పటోళ్ల నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 8.40కి స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందన్నారు. శుక్రవారం సాయంత్రం నుంచి పూజలు మొదలవుతాయని పేర్కొన్నారు. శనివారం గణపతి పూజ, యంత్ర స్థాపన, విగ్రహ స్థాపన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని, ఈ వేడుకలో భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

పది సక్సెస్‌కు యాక్షన్ ప్లాన్

ప్రతీరోజు ప్రత్యేక తరగతులు

- వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి
- ఉత్తమ ఫలితాల సాధనకోసం శ్రమిస్తున్న ఉపాధ్యాయులు

కూకట్‌పల్లి/మూసాపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): 'టెన్త్' వార్షిక పరీక్షల నగారా మోగింది. 2025, మార్చి 21నుంచి ఏప్రిల్ 4వరకు వార్షిక పరీక్షలు జరగనున్నాయి. ఇప్పటికే పాఠశాలలో రివిజన్‌లు ప్రారంభమయ్యాయి. విద్యాశాఖ ఇచ్చిన 40 రోజుల ప్రణాళికకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో బోధనలు కొనసాగుతున్నాయి. వందశాతం ఫలితాల సాధన.. ఎస్ఎస్‌సీలో భేష్ అనిపించుకోవాలనే విద్యాశాఖ పట్టుదల.. క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయుల శ్రమ.. వెరసి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు.

ప్రతీరోజు స్లిప్ టెస్ట్

ప్రతీరోజు ఒక సబ్జెక్ట్‌పై స్లిప్ టెస్ట్ పెడుతూ విద్యార్థులకు పరీక్షల సమయంలో ఉండే ఒత్తిడిని తొలగిస్తున్నారు. పది పరీక్షలో అత్యధికంగా ఉత్తీర్ణత శాతం పెంచేలా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో మాదిరిగా సాయంత్రం స్నాక్స్ అందించాలని ప్రభుత్వం నుంచి కూడా ఆదేశాలు జారీకావడంతో వార్షిక పరీక్షల వరకు విద్యార్థులకు స్నాక్స్ అందించనున్నారు.



మూసాపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయుడు



మూసాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల

40 రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా టెన్త్ చదువుతున్న విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించారు. ఉదయం సాయంత్రం ఒక గంట ప్రత్యేక క్లాసులు తీసుకుంటున్నారు. ప్రతిరోజు ఒక సబ్జెక్ట్.. సోషల్ మిడియాకు విద్యార్థులు దూరంగా ఉండాలి.. ఇంకా 40 రోజుల్లో 10 వార్షిక పరీక్షలు ప్రారంభమౌతుండటంతో ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించారు. సోషల్ మీడియా (ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్)తో పలు సామాజిక మాధ్యమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. చేతిలో పాఠ్య పుస్తకాలు మాత్రమే ఉండాలని సెల్‌ఫోన్‌లకు పూర్తిగా దూరంగా ఉండాలి. ముఖ్యమైన ప్రశ్నలను గుర్తించుకోవాలి. పరీక్షలో మార్కులు ఎక్కువగా సాధించడానికి ఉపయోగపడే విధి విధానాలు విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరిస్తున్నారు.

ఉత్తీర్ణత పెంచడమే లక్ష్యం



మూసాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో గతం కంటే ఈసారి ఉత్తీర్ణత పెంచడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. ముఖ్యంగా గణితం, భౌతిక శాస్త్రం, ఆంగ్లం సబ్జెక్ట్‌లపై ఎక్కువగా దృష్టిసారించాం. ప్రతిరోజు స్లిప్ టెస్ట్‌లు రాయిస్తున్నాం. మెరుగైన ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం.

- ఆరీఫ్‌ఖాన్ హెచ్ఎం, మూసాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల

అర్థం అయ్యేలా బోధిస్తున్నారు..



మాకు అర్థం కాని సబ్జెక్ట్‌లపై ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులు సందేహాలు తీరుస్తున్నారు. ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. మంచి మార్కులు వచ్చేలా చదువుకుంటున్నా.

- బి.సాయిరామ్, 10వ తరగతి విద్యార్థి, మూసాపేట ప్రభుత్వ పాఠశాల

జీవశాస్త్రం ఎంతో కీలకం



10వ తరగతిలో విద్యార్థులు ఉత్తీర్ణులు కావడంలో జీవశాస్త్రం ముఖ్య పాత్ర పోషిస్తుంది. వారికి సరళమైన రీతిలో అర్థం అయ్యేల పాఠాలు చెబుతున్నాం. విద్యార్థులను గ్రూపులుగా విభజించి బోధిస్తున్నాం.

- శ్రీధర్, బయోలజీ టీచర్

పాలిసెట్ నోటిఫికేషన్ ఎప్పుడు?

- అభ్యర్థుల ఎదురుచూపులు
- నాన్ లోకల్ కేటగిరీ ప్రవేశాలకు అర్హతపై వీడని సస్పెన్స్
- డిప్లమా కోర్సులపై మక్కువ చూపుతున్న నగర విద్యార్థులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పాలిసెట్)-2025 నోటిఫికేషన్ జారీ ఈ ఏడాది మరింత ఆలస్యం కానుందా.. అంటే సంబంధిత విభాగం అధికారుల నుంచి అవుననే జవాబు వస్తోంది. వాస్తవానికి ప్రతియేటా ఏప్రిల్/మే నెలల్లో నిర్వహించే పాలిసెట్ నిమిత్తం జనవరిలోనే నోటిఫికేషన్‌ను సాంకేతిక విద్యా శిక్షణా మండలి జారీ చేస్తుంది. అయితే.. ఈ ఏడాది ఫిబ్రవరిలో రెండువారాలు దాటినా, నోటిఫికేషన్ విడుదల కాకపోవడంతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకునే అభ్యర్థులకు ఎదురు చూపులు తప్పడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి పదేళ్ల పూర్తయిన నేపథ్యంలో నాన్‌లోకల్ కేటగిరీలో ఏపీ అభ్యర్థులకు ప్రవేశాల అర్హతపై సస్పెన్స్ నెలకొంది. ఈ విషయమై ప్రభుత్వం నుంచి స్పష్టత రాకపోవడమే నోటిఫికేషన్ జారీలో ఆలస్యానికి కారణమని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు నెలాఖరులోగా నోటిఫికేషన్ జారీచేసే అవకాశం ఉందని చెబుతున్నారు. లక్షలమంది విద్యార్థులకు సంబంధించిన ఈ అంశంపై ప్రభుత్వ వెంటనే స్పందించాలని ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేస్తున్నారు.

డిప్లమా కోర్సులపై పెరిగిన మక్కువ

ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో ఇంజనీరింగ్/నాన్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలను రాష్ట్ర సాంకేతిక విద్యామండలి నిర్వహిస్తోంది. డిప్లమా కోర్సులు పూర్తిచేసి త్వరితగతిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందాలనుకునే టెన్త్ పాసైన విద్యార్థులు పాలిసెట్ రాసేందుకు మక్కువ చూపుతున్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువమంది పోటీపడగా, గత కొన్నేళ్లుగా పట్టణ ప్రాంత విద్యార్థులు సైతం డిప్లమా కోర్సులకు ఆకర్షితులవుతున్నారు. గత మూడేళ్లుగా పాలిసెట్‌కు దరఖాస్తుల సంఖ్య భారీగా పెరుగుతుండడమే ఇందుకు నిదర్శనం. గతేడాది పాలిసెట్‌కు 1.25 లక్షలకు పైగా దరఖాస్తులు రావడమే ఇందుకు నిదర్శనం. రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు కొన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో



ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, మారేడ్‌పల్లి

ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలకు 42:36:22 నిష్పత్తిలో సీట్ల కేటాయింపు ఉండడంతో ఆ ప్రాంతాల విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది.

డిప్లమాస్థాయిలోనే అధునాతన టెక్నాలజీస్

సాధారణంగా బీటెక్, ఎంటెక్ స్థాయిల్లో యూనివర్సిటీలు విద్యార్థులకు పరిచయంచేసే అధునాతన టెక్నాలజీస్ పాలిటెక్నిక్ విద్యలోనే లభిస్తున్నాయి. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్, బిగ్‌డేటా అండ్ క్లౌడ్ కంప్యూటింగ్ కోర్సులను గత నాలుగేళ్ల నుంచి మారేడ్‌పల్లిలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్‌లోనూ, పలు ప్రైవేటు పాలిటెక్నిక్‌లలోనూ బోధిస్తున్నారు. ఆయా కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు సాఫ్ట్‌వేర్, కార్పొరేట్ సంస్థల నుంచి ఆఫర్లు వస్తుండడంతో, ఆ కోర్సులను బోధించేందుకు మరిన్ని ప్రైవేటు పాలిటెక్నిక్‌లు మొగ్గు చూపుతున్నాయి. ఇవికాక సంప్రదాయ సివిల్, మెకానికల్, ఈఈఈ, ఈసీఈ.. తదితర ఇంజనీరింగ్ కోర్సులతో పాటు పలు యూనివర్సిటీలు అందించే నాన్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలను కూడా పాలిసెట్ ర్యాంకు ఆధారంగా కల్పిస్తున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అందించే వ్యవసాయ డిప్లమా కోర్సులు, కొండా లక్ష్మణ్ రాష్ట్ర హార్టికల్చర్ యూనివర్సిటీ అందించే ఉద్యానవన డిప్లమో కోర్సులు, పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ అందించే డిప్లమా కోర్సుల అడ్మిషన్లు కూడా పాలిసెట్ ర్యాంకుతోనే కల్పిస్తుండడం గమనార్హం.

'మనూ'లో పార్ట్‌టైం పీహెచ్‌డీ కోర్సులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలో స్పాన్సర్డ్, సెల్ఫ్‌ఫైనాన్సింగ్ మోడ్‌లో పార్ట్‌టైం పీహెచ్‌డీ కోర్సుల్లో చేరేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఎం.వనజ తెలిపారు. కామర్స్ బిజినెస్ మేనేజ్‌మెంట్, సైన్స్ ఎడ్యుకేషన్, మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, సోషల్ సైన్సెస్, హిస్టరీ విభాగాల్లో పీహెచ్‌డీ చేసేందుకు అవకాశముందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి 17 ఆఖరు తేదీ, ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం మనూ వెబ్‌సైట్‌ను చూడాలన్నారు.

ఆకట్టుకున్న ఏఐ ప్రదర్శన



సంచార ప్రయోగశాల యాత్రలో పాల్గొన్న అధికారులు, నిర్వాహకులు

భెల్‌కాలనీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించడంతో పాటు ఆర్టిఫీషియల్ ఇంటలిజన్స్‌పై అవగాహన కల్పించేందుకు ఫ్యూచరిస్టిక్ ల్యాబ్ ఆన్ వీల్స్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన సంచార ప్రయోగశాల ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బస్సు యాత్రలో వివిధ రకాల ఏఐ నమూనాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు నిర్వాహకులు. మారుతున్న సమాజం కోసం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించి వారికి ఐటీ త్రీడీ ప్రింటింగ్, ఐఓటీ, రోబోటిక్స్, ఎంఎల్ స్టీమ్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్ తదితర 30 అంశాలకు పైగా వివిధ నమూనాలను ప్రదర్శించి విద్యార్థులకు వాటి బోధనపై వివరించారు.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గల ప్రభుత్వ పాఠశాలల్లో సంచార బస్సుయాత్రను ఏర్పాటు చేస్తూ నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం భెల్ టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు ప్రారంభించి, విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి పిపి. రాథోడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, నిర్వాహకులు మధులాష్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంత్రి పూజలు

చందానగర్, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి): చందానగర్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు విశాఖ శారదాపీఠం ఉత్తర పీఠాధిపతి తాస్మావేంద్ర సరస్వతి స్వామితో కలిసి గురువారం పూజలు చేశారు. అనంతరం ఆలయంలోని ఆంజనేయస్వామి, భవానీశంకర స్వామి ఆలయాలకు తిలకించారు. అనంతరం గోశాలకు వెళ్లి గోవులకు మోతను అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో మాటామంతీ చేశారు.

సీతారామచంద్ర స్వామివారికి బంగారు కీరిటం.. వెండి ఆభరణాలు అందజేత

- దాతలు, స్థానికుల సహకారంతో చేయించిన ఆభరణాలు ఆలయ ఈవోకు అందజేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- త్వరలో 20 అడుగుల ఆంజనేయ విగ్రహం ఏర్పాటు చేస్తాం

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): దాతలు.. స్థానికుల సహకారంతో చేయించిన బంగారు కిరీటం, వెండి ఆభరణాలను సీతారామస్వామి దేవాలయంలో ఆలయ ఈవోకు అందరి సమక్షంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందజేశారు. గురువారం కూకట్‌పల్లి శ్రీ సీతరామస్వామి దేవాలయంలో సుమారు 637 గ్రాముల బంగారు కిరీటం, 500 గ్రాముల వెండి ఆభరణాలను ఇక



సీతారామచంద్రస్వామి ఆలయంలో బంగారు కిరీటం, వెండి ఆభరణాలు ఆలయ ఈవోకి అందజేస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నుంచి ప్రతి పండుగకు స్వామివారికి అలంకరించనున్నట్లు తెలిపారు. అలాగే దేవాలయం పక్కనే ఉన్న స్థల యాజమానులతో మాట్లాడి అర్చకుల నివాసం, వంటశాల నిర్మాణం చేపట్టాలని యోచిస్తున్నట్లు తెలిపారు. అలాగే 20 అడుగుల హనుమాన్ విగ్రహం నమూనాను ఇప్పటికే శిల్పుల ద్వారా తెప్పించి రామాలయానికి, దాతలకు కూడా అందించామని తెలిపారు. ఈవో మాట్లాడుతూ రామాలయం దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. శ్రీరామనవమి పర్వదినాల్లో ఏర్పాట్ల కోసం దేవదాయశాఖ అధికారులతో మాట్లాడి ఎక్కువ నిధులు మంజూరు జరిగేలా తనవంతు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, తులసిరామ్, సూర్యారావు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీఎస్ఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

సీఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న అభివృద్ధి పనులు అభినందనీయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం ఫ్రీడం ఆయిల్ కంపెనీ ఎండీ ప్రదీప్ చౌదరిని కలిసి ఘనంగా సత్కరించారు. బాలాజీనగర్ డివిజన్‌లో 2.5 ఎకరాల్లో ఫ్రీడం పార్కు అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. రేయిన్‌బో విస్తా పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో పాఠశాల ఏర్పాటు చేయాలని కోరడంతో వారు సానుకూలంగా స్పందించారు.

రెండోరోజూ కొనసాగిన ఫుట్‌పాత్‌ల ఆక్రమణల తొలగింపు

బాలానగర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్ ఆక్రమణలపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. బుధవారం ఫిరోజ్‌గూడ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి బాలానగర్ ఎక్స్ రోడ్డు వరకు ఫుట్‌పాత్‌ల తొలగింపులు చేపట్టిన అధికారులు రెండోరోజు కూడా తొలగింపు చర్యలు చేపట్టారు. గురువారం సుమారు 12 ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా బాలానగర్ ట్రాఫిక్ సీఐ సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపులు నిత్యం జరుగుతూనే ఉంటాయని తెలిపారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ట్రాఫిక్‌కు, పాదచారులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు, కూకట్‌పల్లి టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



బాలానగర్ ప్రధాన రహదారి ఫుట్‌పాత్‌పై ఉన్న ఆక్రమణలను తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు



శోభనా సెంటర్ వద్ద రోడ్డుపై ఎలక్ట్రానిక్ వస్తువులు తీసి వేయాలని హెచ్చరిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

పడకేసిన పారిశుధ్యం

ఇళ్ల మధ్య గుట్టలుగా చెత్త ● పట్టించుకోని అధికార గణం



నెహ్రూనగర్‌లో శ్మశాన వాటిక పక్కన పేరుకుపోయిన చెత్త

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం, సూరారం డివిజన్లలో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్వచ్ఛ హైదరాబాద్ దిశగా అడుగులు వేస్తుంటే కాలనీలు, బస్తీల్లో మాత్రం చెత్త గుట్టలుగా పేరుకుపోయి పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారుతోంది. చెత్తను తరలించాల్సిన పారిశుధ్య కార్మికుల నిర్లక్ష్యం కారణంగా చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. గాజులరామారం డివిజన్ పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీ, ఆదర్శనగర్, మెట్‌కానీగూడ, సూరారం డివిజన్‌లోని నెహ్రూనగర్, మార్కండేయనగర్, కళావతినగర్, న్యూషాపూర్‌నగర్, రాజీవ్ గాంధీనగర్, సూరారం విలేజ్, తదితర ప్రాంతాల్లో ఈ సమస్య స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తోంది. సంబంధిత అధికారులకు విషయం తెలియజేసినా పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. షాపూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో చెత్తను వేయడం, మరలా అక్కడి నుంచి డంపింగ్ యార్డుకు తరలిస్తుంటారు. దీనివల్ల ఆసుపత్రిలోని రోగులకు ఈ దుర్వాసన వెదజల్లడంతో ఉన్న రోగం తగ్గకపోగా కొత్త రోగాలు చుట్టుముడుతున్నాయని వాపోతున్నారు. నెహ్రూనగర్ శ్మశాన వాటిక కాంపౌండ్ వాల్‌కి పక్కనే స్థానికులు చెత్తవేయడంతో రోడ్డంతా చెత్తతో నిండిపోయి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ రహదారిలోనే ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ ఉండడంతో విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హెచ్ఏఎల్‌కాలనీ సిటీప్లేస్ ఫంక్షన్‌హాల్‌కి సమీపంలోని ఖాళీ స్థలంలో కొందరు చెత్తవేయడంతో అశుభ్రంగా మారుతోంది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని స్థానికులు బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేయకుండా చూడాలని, ప్రతిరోజు వచ్చే చెత్త ఆటోలోనే చెత్తవేయాలి. నగరం పరిశుభ్రంగా ఉండేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని పలువురు అధికారులను కోరుతున్నారు.

సకాలంలో తొలగించకపోవడంతోనే...

కాలనీలు, బస్తీల్లో పారిశుధ్య కార్మికులు సకాలంలో చెత్తను తొలగించని కారణంగానే అపరిశుభ్రంగా మారుతోంది. దీనికోసం అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలి. ఎక్కడ పడితే అక్కడ చెత్తవేసే వారికి ఫైన్‌లు విధించడం చేయకపోవడంతోనే ఇలా జరుగుతోంది. అధికారులు దీనిపై నిఘాపెట్టి బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేయకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



షాపూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి పక్కనే చెత్త



హెచ్ఏఎల్‌కాలనీలో అపరిశుభ్రంగా చెత్త

సిబ్బంది పట్టించుకోవడం లేదు



కాలనీలు, బస్తీల్లోని ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో చెత్తవేయడంతోనే పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. పారిశుధ్య సిబ్బందికి తెలిపినా పట్టించుకోవడం లేదు. నెలనెలా జీతాలు తీసుకొనే అధికారులు నగర పరిశుభ్రతను ఎందుకు పట్టించుకోరని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పేరుకుపోయిన చెత్తను తొలగించాలి. - పెద్దిరాజు, న్యూషాపూర్‌నగర్

రోగాల బారిన పడుతున్నాం



చెత్త పేరుకుపోతుండటంతో అంటురోగాల బారిన పడుతున్నాం. అధికారులు, సిబ్బంది సక్రమంగా విధి నిర్వహణ చేస్తే కాలనీలు, బస్తీలు పరిశుభ్రంగా ఉంటాయి. నిర్లక్ష్యంగా ఎక్కడ పడితే అక్కడ చెత్తవేయడంతోనే అపరిశుభ్రంగా మారుతున్నాయి. - పోచమ్మ, నెహ్రూనగర్



శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన కాలనీవాసులు

సమస్యలు పరిష్కరిస్తాం : కొలన్

నిజాంపేట్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 191 కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని కాలనీవాసులు కలసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యను అధికారులకు తెలియజేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి మల్లిఖార్జున స్వామి జాతర



మల్లిఖార్జున స్వామి

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్‌లోని మెట్‌కానిగూడ, రాజీవ్‌గాంధీనగర్‌లో ఉన్న మల్లిఖార్జున స్వామి జాతర ఉత్సవాలను 15 నుంచి 18 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. జాతర తొలిరోజు ఉదయం 4 గంటలకు స్వామివారి మేల్కొలుపు, 8 గంటలకు కట్నం పెట్టబడును, ఉదయం 12 గంటలకు సదర్ పట్నం నిర్వహిస్తారని తెలిపారు. ఆదివారం ప్రధాన జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.



భిక్ష చేస్తున్న శివస్వాములు

ఉమామహేశ్వర ఆలయంలో మహా పూజలు

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సూరారం ఉమామహేశ్వర ఆలయంలో శివస్వాములు శివరాత్రిని పురస్కరించుకొని గురువారం మహాపూజ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన శివస్వాములు పెద్దఎత్తున శివపూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు శివభిక్ష ఏర్పాటుచేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం స్వామివారికి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్‌గౌడ్, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు



ప్రత్యేక అలంకరణలో ఉత్సవ మూర్తులు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు నాలుగు రోజులుగా కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. బుధవారం హోమం, బలిహారణం, నిషా సుర్ణోవం నిర్వహించారు. సాయంత్రం రుక్మిణీ సత్యభామ సమేతంగా వేణుగోపాలస్వామిని హనుమంత్ వాహనంపై ఊరేగించారు. గురువారం ఉదయం శ్రీసుదర్శన హోమం, బలిహారణం, గరుడ వాహనసేవ నిర్వహించారు. ఈ ఉత్సవాలు శనివారంతో ముగుస్తాయని ఆలయ ధర్మకర్త ఠాగూర్ రాజేంద్రసింగ్ తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు ప్రజలు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



చల్లని నీడనిస్తున్న చెట్లు

హరితహారంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా కాలనీవాసులు, అధికారులు మొక్కలను నాటగా అవి నేడు వృక్షాలుగా మారాయి. జీడిమెట్ల డివిజన్‌లోని హెచ్ఏఎల్ రాఘవేంద్రకాలనీ నుంచి బ్యాంక్‌కాలనీకి వెళ్ళే ప్రధాన రహదారిలో చల్లని నీడనిస్తూ స్వచ్ఛమైన గాలిని అందించడంలో ఎంతోమంది ఈ చెట్ల కింద సేద దీరుతున్నారు.

- పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి)

డ్రైవర్ అదృశ్యం



ప్రబీర్‌కుమార్

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): డీసీఎంలో డెకరేషన్ సామగ్రిని తీసుకొచ్చి గోదాంలో వదిలిన వెళ్లిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. పేట్‌బషీరాబాద్ ఎస్ఐ మహేశ్వరరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వెస్ట్‌బెంగాల్‌కు చెందిన ప్రబీర్‌కుమార్ మండల్(33) బతుకుదెరువు కోసం వలస వచ్చి పేట్‌బషీరాబాద్‌లోని ఓ డెకరేషన్ గోదాంలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 10న డీసీఎంలో డెకరేషన్ సామగ్రిని తీసుకొచ్చి గోదాంలో వదిలి వెళ్ళాడు. అతడు తిరిగి రాకపోవడంతో యజమాని చుట్టుపక్కల వెతికినా కనబడకపోవడంతో యజమాని పేట్‌బషీరాబాద్ పోలీసుకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గాజులరామారం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సబ్‌స్టేషన్ కైలాసహిల్స్ షంషీగూడ 11కేవీ ఫీడర్ల మరమ్మతుల కారణంగా ఉదయం 10 నుంచి 3 వరకు మహాదేవ్‌పురం, బాలయ్యబస్తీ, శిరిడిహిల్స్, కైలాసహిల్స్, ఐశ్వర్య ఎస్టేట్, నందినిహిల్, మహదేవపురం వార్డు ఆఫీస్‌లైన్, లలితా హాస్పటల్ లైన్లలో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఏఈ చైతన్యభార్గవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఎమ్మార్వో ఎప్పుడొస్తారో?



కుత్బుల్లాపూర్ మండల కార్యాలయం



తాళం తీయని ఎమ్మార్వో గది

గాజులరామారం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ లాంగ్‌లీవ్‌పై వెళ్లడంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు కుల ధృవీకరణ, ఇతర సర్టిఫికెట్ల కోసం కార్యాలయం చుట్టూ రోజుల తరబడి తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ఎవరైనా ఫిర్యాదు చేయాలంటే ఆయన అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తహసీల్దార్‌కి వినతిపత్రం ఇవ్వాల్సివస్తోందని తెలుపుతున్నారు. ఎమ్మార్వో వచ్చి సంవత్సరం పైగా కావస్తున్నా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో లేరనే విమర్శలూ ఉన్నాయి. కొన్నాళ్ళు ఎన్నికల డ్యూటీ, మరికొన్ని రోజులు ధరణి అంటూ రాకపోవడం, ఈమధ్యకాలంలో లాంగ్‌లీవ్ పెట్టి వెళ్లడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కార్యాలయానికి వచ్చేవారు తెలుపుతున్నారు. దీంతో కార్యాలయంలో పెండింగ్ ఫైల్స్ గుట్టలుగా పేరుకుపోయాయి. ప్రజా సమస్యలు పరిష్కరించే బాధ్యత మొత్తం డిప్యూటీ తహసీల్దార్, ఇతర సిబ్బందిపై పడటంతో పనులు ఆలస్యం అవుతున్నాయని పలువురు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజా సమస్యలు తీర్చాలని కోరుతున్నారు.

అసలే ఇరుకురోడ్డు.. అడ్డదిడ్డంగా పార్కింగ్

● మహిళలు ఆ దారిన వెళ్లాలంటే అవస్థలే
● అధికారులు స్పందించాలి



రహదారిలో పార్కింగ్ చేసిన వాహనాలు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఐడీపీఎల్ నుంచి జగద్గిరిగుట్టకు వెళ్ళే ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న రంగారెడ్డినగర్ వివేకానంద విగ్రహం రహదారి నుంచి రంగారెడ్డినగర్‌కు వెళ్తున్న మార్గంలో రోడ్డుకు ఇరువైపులా ఆటోలు, మినీ గూడ్స్ వాహనాలు ఇష్టానుసారంగా రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీనికి తోడు పక్కనే ఉన్న వైన్స్‌లో మందుబాబులు మద్యం కొనుగోలు చేసి ఈ రహదారిలో ఎక్కడపడితే అక్కడ మద్యం సేవిస్తున్నారు. దీంతో సాయంత్రం సమయాల్లో కాలనీలకు వెళ్ళే మహిళలు, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు ఆ మార్గంలో రాకపోకలు సాగించాలంటే అష్టకష్టాలు పడుతున్నామని పేర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో ఎక్కడ పడితే అక్కడ మందుబాబులు మూత్రవిసర్జన చేస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు ఆ రహదారిలో వాహనాలను నిలపకుండా చూడాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

రాకపోకలకు అవస్థలు



ఈ దారిన వెళ్ళేందుకు మహిళలు, కార్మికులు భయాందోళన చెందాల్సి వస్తోంది. రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేయడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. అధికారులు స్పందించి రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడాలి. - రాణి, రంగారెడ్డినగర్

చర్యలు తీసుకుంటాం

రహదారిపై పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకొంటాం. పార్కింగ్ చేస్తున్న ప్రాంతాలకు సిబ్బందిని పంపించి ప్రజలు ఇబ్బంది కలుగకుండా చేస్తాం. వాహనదారులు రహదారిలో పార్కింగ్ చేయవద్దు. అలాగే ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలి. అక్రమ పార్కింగ్ చేసేవారిపై చర్యలు తీసుకొంటాం. - సురేష్, ట్రాఫిక్ సీఐ, బాలానగర్

తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు

గాజులరామారం ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడు బుధవారం తప్పిపోయి గురువారం పోలీసులకు దొరికాడు. సూరారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్‌కు చెందిన ఆనంద్‌రావ్ బతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చి సూరారం శివాలయం నగర్‌లో గత రెండు సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. అతని కుమారుడు ప్రీతం(5)కు సంవత్సరాలు. బాలుడు ఇంటి ముందు ఆడుకుంటూ తప్పిపోయాడు.

తండ్రి సూరారం పోలీసులకు రాత్రి ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేపట్టారు. అయితే బాచుపల్లి పరిసర ప్రాంతాల్లో బాలుడు ఏడ్చుకుంటూ రోడ్డుపై కనిపించడంతో స్థానికంగా ఉన్నవారు చేరదీశారు. బాలుడు తప్పిపోయాడని పలు మాధ్యమాల్లో ప్రకటనలు రాగా అది చూసిన వారు సూరారం పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు అక్కడికి చేరుకొని బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు.



బాచుపల్లి, కేపీహెచ్‌బీ, జేఎన్‌టీయూలోని సీఎంఎస్ జూనియర్ కాలేజీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫేర్‌వెల్ పార్టీలో పాల్గొన్న సీఎంఎస్ చైర్మన్ కొంక చంద్రశేఖర్‌రావు, మూడు బ్రాంచీల ప్రిన్సిపాల్స్ విద్యార్థులు తదితరులు.

- హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి)

అభాగ్యుడిని చేరదీసి.. కుటుంబ సభ్యులకు అప్పగింత



షాజీని తల్లికి అప్పగిస్తున్న గిరి, ఎస్ఐ వెంకటేష్

సరూర్‌నగర్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): రోడ్లపై పిచ్చోడిలా తిరుగుతున్న ఓ అభాగ్యుడిని చేరదీసిన బాలాపూర్ మండలం నాదర్‌గుల్‌లోని మాతృదేవోభవ అనాథాశ్రమం నిర్వాహకులు.. రెండేళ్ల తర్వాత అతడి ఆచూకీ తెలుసుకుని గురువారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. వివరాలిలా ఉన్నాయి.. నగరంలోని నాంపల్లి ప్రాంతానికి చెందిన అబ్రహాం షాజీ మతిస్థిమితం కోల్పోయి రెండేళ్ల క్రితం ఇంట్లో నుంచి బయటకు వచ్చి తిరిగి ఇంటికి చేరుకోలేదు. కాగా రోడ్డుపై తిరుగుతున్న అతడిని గమనించిన స్థానికులు మాతృ దేవోభవ ఆశ్రమం నిర్వాహకుడు గట్టు గిరికి సమాచారం ఇవ్వగా, ఆయన షాజీని చేరదీసి తమ ఆశ్రమానికి తీసుకువచ్చి మామూలు వ్యక్తిగా మార్చారు. ఈ క్రమంలో ఆధార్ కార్డు కోసం అతడిని ఆధార్ నమోదు కేంద్రానికి తీసుకెళ్లగా అప్పటికే అతడికి ఆధార్ ఉన్నదని వెల్లడయింది. దాంతో ఆధార్ కార్డులోని ఫోన్ నంబర్‌కు ఫోన్ చేసి కుటుంబ సభ్యులకు వారికి విషయం తెలియజేయగా గురువారం షాజీ తల్లి అబ్రహాం రెజీనా ఆశ్రమానికి వచ్చి కుమారుడిని చూసి భావోద్వేగంతో కన్నీటి పర్యంతమైంది. ఆదిభట్ల ఎస్ఐ వెంకటేశ్ సమక్షంలో అతడిని రెజీనాకు అప్పగించారు.



శ్రీశైలంగౌడ్‌కి పుష్పగుచ్ఛం అందజేస్తున్న క్రిష్ణారెడ్డి

మాజీ ఎమ్మెల్యేని కలిసిన నూతన కమిషనర్

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ నివాసంలో గురువారం కొంపెల్లి మున్సిపల్ నూతన కమిషనర్ క్రిష్ణారెడ్డి కలిశారు. అనంతరం శ్రీశైలంగౌడ్ కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజలకు, కొంపెల్లి మున్సిపల్ అభివృద్ధికి కృషిచేయాలని కోరారు. సమావేశంలో కొంపెల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్‌గౌడ్, కొంపెల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ పాల్గొన్నారు.



నర్సారెడ్డి భూపతిరెడ్డికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న శివాజీ యూత్ సభ్యులు

శివాజీ జయంతికి ఆహ్వానం

దుండిగల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపాలిటీలోని పోచమ్మగడ్డ వద్ద ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే ఛత్రపతి మహారాజ్ జయంతి వేడుకలకు హాజరుకావలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డికి సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరి ప్రశాంత్‌గౌడ్, శివాజీ యూత్ అధ్యక్షుడు విష్ణుకాంత్, నర్సింహ, తిరుపతి, మాసన్న, అశోక్, సాంబశివలు పాల్గొన్నారు.



తవ్వి వదిలేసిన రోడ్డు

రోడ్డుకు మరమ్మతులు చేయాలి

నిజాంపేట్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నల్లపోచమ్మ గుడి రహదారి కల్వర్ట్ వద్ద తవ్వి, మరమ్మతులు చేయకుండా అధికారులు వదిలేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. తవ్విన రోడ్డుకు కనీసం హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటుచేయలేదు. దీంతో రాత్రి సమయంలో వాహనదారులు కింద పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తవ్వి వదిలేసిన రోడ్డుకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



సర్వే పత్రాలను పరిశీలిస్తున్న ఎమ్మార్వో పూల్‌సింగ్

అదనపు తరగతి గదులకు స్థల సర్వే

దుండిగల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలకు అదనపు తరగతి గదులు నిర్మించేందుకు బాచుపల్లిలోని స్థలానికి అధికారులు గురువారం సర్వే నిర్వహించారు. గతంలో ఈ స్థలాన్ని ప్రజా అవసరాల కోసం ఉపయోగించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీజేపీ నాయకులు ఆకుల సతీష్ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాచుపల్లి ప్రభుత్వ పాఠశాలలో పెరుగుతున్న విద్యార్థులకు అనుగుణంగా అదనపు గదులను నిర్మించేందుకు రెవెన్యూ, హెచ్ఎండబ్ల్యూఎస్, మండల ఎడ్యుకేషన్ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించారు. దీంతో ఆకుల సతీష్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



చందానగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులతో మంత్రి శ్రీధర్‌బాబు

వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంత్రి పూజలు

చందానగర్, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి): చందానగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు విశాఖ శారదాపీఠం ఉత్తర పీఠాధిపతి తాస్మావేంద్రసరస్వతి స్వామితో కలిసి గురువారం పూజలు చేశారు. అనంతరం ఆలయంలోని ఆంజనేయస్వామి, భవానీశంకరస్వామి ఆలయాలకు తిలకించారు. అనంతరం గోశాలకువెళ్లి గోవులకు మేతను అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో మాటామంతీ చేశారు. ఇక్కడికి వచ్చి స్వామికి పూజలు నిర్వహించడం ఎంతో ఆనందాని ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రఘుపతిరెడ్డి, సుభాను, అశోక్‌యాదవ్, దేవేందర్‌రెడ్డి, రాంగోపాల్‌రావు, ప్రధాన అర్చకులు సుదర్శనం సత్యసాయి ఉన్నారు.



షిరిడీసాయిబాబా ఆలయంలో హోమం చేస్తున్న భక్తులు

వైభవంగా షిరిడీసాయిబాబా ఆలయ వార్షికోత్సవం

చందానగర్, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ షిరిడీసాయిబాబా ఆలయ 13వ వార్షికోత్సవం గురువారం వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన కార్యక్రమంలో భాగంగా కాకడ హారతి, క్షీరాభిషేకం, చండీహోమం, అన్నప్రసాద వితరణ, లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ యు.వి.రమణమూర్తి కమిటీ సభ్యులు చెన్నారెడ్డి, ప్రసాద్, జైపాల్‌రెడ్డి, నర్సింహారావు, కరుణాకర్‌గౌడ్ ఉన్నారు.



ఏఐపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను పరిశీలిస్తున్న విద్యాశాఖ అధికారులు

ఆకట్టుకున్న ఏఐ ప్రదర్శన

భెల్‌కాలనీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌పై అవగాహన కల్పించేందుకు ఫ్యూచరిస్టిక్ ల్యాబ్ ఆన్ వీల్స్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన సంచార ప్రయోగశాల ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బస్సు యాత్రలో వివిధ రకాల ఏఐ నమూనాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు నిర్వాహకులు. మారుతున్న సమాజం కోసం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి వారికి ఐటీ త్రీడీ ప్రింటింగ్, ఐఓటీ, రోబోటిక్స్, ఎంఎల్ స్టీమ్, ప్లాబమ్ సాల్వింగ్ స్కిల్స్ తదితర 30 అంశాలకు పైగా వివిధ నమూనాలను ప్రదర్శించి విద్యార్థులకు వాటి బోధనపై వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గల ప్రభుత్వ పాఠశాలల్లో సంచార బస్సుయాత్రను ఏర్పాటు చేస్తూ నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం భెల్ టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు ప్రారంభించి, విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి పీపీ. రాథోడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, నిర్వాహకులు మధులాష్ తదితరులు పాల్గొన్నారు.



సంచార ప్రయోగశాల యాత్రలో పాల్గొన్న అధికారులు, నిర్వాహకులు

బ్రహ్మోత్సవాలకు రామాలయం ముస్తాబు

రేపటి నుంచి హోమాలు..విశేష ఉత్సవాలు

భెల్‌కాలనీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): దశరథరాముని బ్రహ్మోత్సవాలు.. కల్యాణ మహోత్సవం కోసం ఎంఐజీకాలనీలో గల శ్రీ రామాలయం సర్వాంగసుందరంగా ముస్తాబైంది. శనివారం నుంచి వారం రోజుల పాటు జరుగనున్న శ్రీ సీతారామ దేవాలయ 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు, హోమాలు, చక్రస్నానం, కల్యాణ మహోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లను పూర్తి చేశారు. ఆలయ ప్రాంగణమంతా పందిళ్లు, పచ్చని తోరణాలు, రంగురంగుల పులమాలలతో అలంకరించారు. శివారు ప్రాంతాల్లో సుప్రసిద్ధ క్షేత్రంగా భక్తులచే నిత్యనీరాజనాలందుకుంటున్న రామాలయం ప్రసిద్ధి చెందడంతో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల ఆరంభం సందర్భంగా శనివారం నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు, అర్చనలు, పూర్ణాభిషేకం, నూతన వస్త్రాలంకరణం, మహిళలచే పసుపు కొట్టుట, శ్రీరామచంద్రస్వామి, సీతమ్మవారిని పెండ్లి కుమారుడు.. కుమార్తెగా పట్టువస్త్రాలతో అలంకరణ తదితర ఉత్సవాలు జరుగనున్నాయి. ఆదివారం నిత్యపూజలు, నవగ్రహారాధన, విశేష హోమాలు, సాయంత్రం మన్యూసూక్త విశేషహోమం జరుగుతాయి. సోమవారం 20వ వార్షికం సందర్భంగా ప్రధానహోమం, శ్రీ రామచంద్ర స్వామి దివ్య తిరు కల్యాణ మహోత్సవం, సాయంత్రం శ్రీ సీతామహాలక్ష్మీ అమ్మవారికి 1008 తామరపుష్పాలతో విశేష హోమం, శ్రీసూక్త సంపుటీకరణతో విశేష హోమం జరుగుతాయి. మంగళవారం నిత్యపూజలు, సామూహిక లక్షతులసి పూజ, కుంకుమార్చన, సాయంత్రం శ్రీ సుదర్శన నారసింహహోమం, బుధవారం ఉదయం చక్రస్నానం, సహస్రదాపాలంకరణ, ఊంజల్ సేవ, పవళింపు సేవతో వార్షిక ఉత్సవాలు ముగుస్తాయి.



విశేష పుష్పాలంకరణతో దర్శనమిస్తున్న శ్రీరామచంద్ర స్వామి మూల మూర్తులు



ఎంఐజీకాలనీలో గల రామాలయం



భవానిపురం పార్కు దుస్థితి

పార్కు 'చూడ'తరమా..!

- వాకింగ్ ట్రాక్.. పిచ్చిమొక్కలతో దర్శనం
- నిధులు రాక ఆగిపోయిన అభివృద్ధి
- అధ్వానంగా చందానగర్ భవానిపురం పార్కు

చందానగర్, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి): అందరికీ ఆహ్లాదాన్ని పంచే పార్కు ప్రస్తుతం ఆదరణకు నోచుకోవడం లేదు. నిత్యం వాకింగ్, మానసిక ఉల్లాసం కోసం పెద్దలు, సెలవు దినాల్లో ఆటలకోసం చిన్నారులు.. పార్కులో కొంతసేపు సేదతీరుదామనిఅనుకుంటారు చాలామంది. అలాంటి పార్కు ఇప్పుడు నిరుపయోగంగా మారడమే కాకుండా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. చందానగర్ డివిజన్ భవానీపురం పార్కు ఒకప్పుడు కళకళలాడేది. గతంలో చిన్నారులకోసం జారుడుబండలతో పాటు ఇతర ఆటవస్తువులను ఏర్పాటుచేశారు. ప్రస్తుతం వాకింగ్ ట్రాక్‌లో పిచ్చిగడ్డి, మొక్కలు ఏపుగా పెరిగాయి. పార్కు చుట్టూ ప్రహరీగోడకు అనుకొని పూల మొక్కలు, చెట్లను నాటినా.. అవి ఎండిపోయి ఉన్నాయి. జీహెచ్‌ఎంసీ నుంచి వచ్చే పార్కు నిర్వహణకు రావలసిన నిధులు రాకపోవడంతో అది అధ్వాన్న స్థితికి చేరుకుంది. అధికారులు స్పందించి పార్కును అభివృద్ధి చేయాలని భవానీపురం వీకర్‌సెక్షన్, కాలనీల వాసులు కోరుతున్నారు.

కాలనీవారు ముందుకు వస్తే నిర్వహణ అప్పగిస్తాం



కాలనీవారు పార్కు నిర్వహణ కోసం ముందుకు వస్తే అప్పగిస్తాం. ప్రారంభంలో కాలనీవారు నిర్వహణ తీసుకున్నారు. తరువాత విరమించుకోవడంతో పార్కు నిరుపయోగంగా మారింది. ఇప్పటికైనా వారు ముందుకు వస్తే ఏప్రిల్ నుంచి కాలనీ సంక్షేమ సంఘంకు నిర్వహణ బాధ్యతను అప్పగిస్తాం. ప్రతి 3నెలలకు ఒకసారి నిర్వహణ నిధులు విడుదల అవుతాయి.

- సమీర, అర్బన్ బయోడైవర్సిటీ, చందానగర్ సర్కిల్ - 21 చైర్మన్

పార్కును అభివృద్ధి చేసుకుంటాం..



కాలనీలో ఉన్నది ఒకటే పార్కు. భవానీపురం వీకర్‌సెక్షన్, కాలనీ మధ్యలో ఉండడంతో దీనిని ఎవరూ పట్టించుకోలేదు. దీంతో పార్కులో గడ్డి, పిచ్చిమొక్కలు, చెత్తచెదారంతో నిరుపయోగంగా మారింది. ఈ విషయాన్ని కార్పొరేటర్, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళతాం.

- సురేందర్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు

అధికారులు దృష్టిపెట్టాలి



కాలనీలో 13 ఏళ్ల క్రితం పార్కును ఏర్పాటు చేసుకున్నాం. అప్పట్లో వృద్ధులకు, చిన్నారులకు అది వేదికైంది. సాయంత్రం సమయంలో పెద్దమనుషులు కూర్చొని మాట్లాడుకోనేవారు. గత కొన్ని నెలల నుంచి పార్కు నిరుపయోగంగా మారింది. దీంతో అటువైపు ఎవరూ వెళ్లడంలేదు.

- కృష్ణారెడ్డి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి

వివేకానంద సైనికులుగా యువత మారాలి

- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ





వివేకానంద విగ్రహానికి హారతి ఇస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కార్యక్రమంలో పాల్గొన్న రామకృష్ణ మఠం స్వామీజీలు, విద్యార్థులు

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానంద హైదరాబాద్ పర్యటన సనాతన ధర్మ చరిత్రలో, రామకృష్ణ మిషన్ చరిత్రలో మైలు రాయిగా నిలుస్తుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గురువారం సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్‌లోని స్వామి వివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్వీఐటీ)లో మహబూబ్ కాలేజ్ ఎడ్యుకేషన్ సొసైటీ, రామకృష్ణ మఠం సంయుక్తంగా నిర్వహించిన యూత్ కన్వెన్షన్‌లో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామి వివేకానంద 1893 ఫిబ్రవరి 13న తన జీవితంలో తొలిసారిగా ఓ బహిరంగ సభను ఉద్దేశించి సికింద్రాబాద్ మహబూబ్ కాలేజ్ ప్రాంగణంలో ప్రసంగించారని గుర్తుచేశారు. అమెరికాలోని చికాగోలో జరిగిన విశ్వమత సభలో స్వామి వివేకానంద ప్రసంగానికి నాంది మహబూబ్ కాలేజీలో చేసిన ప్రసంగమని, చికాగో ప్రసంగంలో వేదాలు, పురాణాలు, అనుష్ఠాన వేదాంతం గురించి వివేకానంద చెప్పారన్నారు. ఇనుప కండలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం కలిగిన యువత భారత్‌ను విశ్వగురువుగా చేయగలదని గవర్నర్ ధీమా వ్యక్తం చేశారు. స్వామి వివేకానంద సైనికులుగా యువత మారి ఆయన కలలను సాకారం చేయాలని పిలుపునిచ్చారు. రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద మాట్లాడుతూ.. వివేకానంద బోధనలతో ఆత్మవిశ్వాసం, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బోల్టన్ స్కూల్ చైర్మన్ రవీంద్రనాథ్, మహబూబ్ కాలేజ్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పీఎల్ శ్రీనివాస్, సభ్యులు డాక్టర్ ప్రేమ్ నారాయణ్, నరేష్ యాదవ్, మఠం స్వామీజీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలిసెట్ నోటిఫికేషన్ ఎప్పుడు?

- అభ్యర్థుల ఎదురుచూపులు
- నాన్ లోకల్ కేటగిరీ ప్రవేశాలకు అర్హతపై వీడని సస్పెన్స్
- డిప్లమా కోర్సులపై మక్కువ చూపుతున్న నగర విద్యార్థులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పాలిసెట్)-2025 నోటిఫికేషన్ జారీ ఈ ఏడాది మరింత ఆలస్యం కానుందా.. అంటే సంబంధిత విభాగం అధికారుల నుంచి అవుననే జవాబు వస్తోంది. వాస్తవానికి ప్రతియేటా ఏప్రిల్/మే నెలల్లో నిర్వహించే పాలిసెట్ నిమిత్తం జనవరిలోనే నోటిఫికేషన్‌ను సాంకేతిక విద్యా శిక్షణా మండలి జారీచేస్తుంది. అయితే.. ఈ ఏడాది ఫిబ్రవరిలో రెండువారాలు దాటినా, నోటిఫికేషన్ విడుదల కాకపోవడంతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకునే అభ్యర్థులకు ఎదురుచూపులు తప్పడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో నాన్‌లోకల్ కేటగిరీలో ఏపీ అభ్యర్థులకు ప్రవేశాల అర్హతపై సస్పెన్స్ నెలకొంది. ఈ విషయమై ప్రభుత్వం నుంచి స్పష్టత రాకపోవడమే నోటిఫికేషన్ జారీలో ఆలస్యానికి కారణమని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు నెలాఖరులోగా నోటిఫికేషన్ జారీచేసే అవకాశం ఉందని చెబుతున్నారు. లక్షలమంది విద్యార్థులకు సంబంధించిన ఈ అంశంపై ప్రభుత్వ వెంటనే స్పందించాలని ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేస్తున్నారు.



ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, మారేడ్‌పల్లి

డిప్లమా కోర్సులపై పెరిగిన మక్కువ

ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో ఇంజనీరింగ్/నాన్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలను రాష్ట్ర సాంకేతిక విద్యామండలి నిర్వహిస్తోంది. డిప్లమా కోర్సులు పూర్తిచేసి త్వరితగతిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందాలనుకునే టెన్త్ పాసైన విద్యార్థులు పాలిసెట్ రాసేందుకు మక్కువ చూపుతున్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువమంది పోటీపడగా, గత కొన్నేళ్లుగా పట్టణ ప్రాంత విద్యార్థులు సైతం డిప్లమో కోర్సులకు ఆకర్షితులవుతున్నారు.

గత మూడేళ్లుగా పాలిసెట్‌కు దరఖాస్తుల సంఖ్య భారీగా పెరుగుతుండడమే ఇందుకు నిదర్శనం. గతేడాది పాలిసెట్‌కు 1.25 లక్షలకు పైగా దరఖాస్తులు రావడమే ఇందుకు నిదర్శనం. రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు కొన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలకు 42:36:22 నిష్పత్తిలో సీట్ల కేటాయింపు ఉండడంతో ఆ ప్రాంతాల విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది.

డిప్లమాస్థాయిలోనే అధునాతన టెక్నాలజీస్

సాధారణంగా బీటెక్, ఎంటెక్ స్థాయిల్లో యూనివర్సిటీలు విద్యార్థులకు పరిచయం చేసే అధునాతన టెక్నాలజీస్ పాలిటెక్నిక్ విద్యలోనే లభిస్తున్నాయి. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్, బిగ్‌డేటా అండ్ క్లౌడ్ కంప్యూటింగ్ కోర్సులను గత నాలుగేళ్ల నుంచి మారేడ్‌పల్లిలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్‌లోనూ, పలు ప్రైవేటు పాలిటెక్నిక్‌లలోనూ బోధిస్తున్నారు. ఆయా కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు సాఫ్ట్‌వేర్, కార్పొరేట్ సంస్థల నుంచి ఆఫర్లు వస్తుండడంతో, ఆ కోర్సులను బోధించేందుకు మరిన్ని ప్రైవేటు పాలిటెక్నిక్‌లు మొగ్గు చూపుతున్నాయి. ఇవి కాక సంప్రదాయ సివిల్, మెకానికల్, ఈఈఈ, ఈసీఈ.. తదితర ఇంజనీరింగ్ కోర్సులతో పాటు పలు యూనివర్సిటీలు అందించే నాన్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలను కూడా పాలిసెట్ ర్యాంకు ఆధారంగా కల్పిస్తున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అందించే వ్యవసాయ డిప్లమా కోర్సులు, కొండా లక్ష్మణ్ రాష్ట్ర హార్టికల్చర్ యూనివర్సిటీ అందించే ఉద్యానవన డిప్లమో కోర్సులు, పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ అందించే డిప్లమా కోర్సుల అడ్మిషన్లు కూడా పాలిసెట్ ర్యాంకుతోనే కల్పిస్తుండడం గమనార్హం.

సీతారాములకు బంగారు కిరీటం

ఆలయ ఈవోకు అందజేసిన ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): దాతలు.. స్థానికుల సహకారంతో చేయించిన బంగారు కిరీటం, వెండి ఆభరణాలను సీతారామస్వామి దేవాలయంలో ఆలయ ఈవోకు అందరి సమక్షంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందజేశారు. గురువారం కూకట్‌పల్లి శ్రీ సీతారామస్వామి దేవాలయంలో సుమారు 637 గ్రాముల బంగారు కిరీటం, 500 గ్రాముల వెండి ఆభరణాలను ఇక నుంచి ప్రతి పండుగకు స్వామివారికి అలంకరించనున్నట్లు తెలిపారు. అలాగే దేవాలయం పక్కనే ఉన్న స్థల యాజమానులతో మాట్లాడి అర్చకుల నివాసం, వంటశాల నిర్మాణం చేపట్టాలని యోచిస్తున్నట్లు తెలిపారు. అలాగే 20 అడుగుల హనుమాన్ విగ్రహం నమూనాను ఇప్పటికే శిల్పుల ద్వారా తెప్పించి రామాలయానికి, దాతలకు కూడా అందించామని తెలిపారు. ఈవో మాట్లాడుతూ రామాలయం దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. శ్రీరామనవమి పర్వదినాల్లో ఏర్పాట్ల కోసం దేవదాయశాఖ అధికారులతో మాట్లాడి ఎక్కువ నిధులు మంజూరు జరిగేలా తనవంతు కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, తులసిరామ్, సూర్యారావు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'మనూ'లో పార్ట్‌టైం పీహెచ్‌డీ కోర్సులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలో స్పాన్సర్డ్, సెల్ఫ్‌ఫైనాన్సింగ్ మోడ్‌లో పార్ట్‌టైం పీహెచ్‌డీ కోర్సుల్లో చేరేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఎం.వనజ తెలిపారు. కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్, సైన్స్, ఎడ్యుకేషన్, మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, సోషల్ సైన్సెస్, హిస్టరీ విభాగాల్లో పీహెచ్‌డీ చేసేందుకు అవకాశముందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి 17 ఆఖరు తేదీ, ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం మనూ వెబ్‌సైట్‌ను చూడాలన్నారు.



మాట్లాడుతున్న ఆచార్య నాగరాజు

సరోజినీనాయుడికి నివాళులు

గచ్చిబౌలి, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ మాదాపూర్‌లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరోజినీ నాయుడు జయంతోత్సవాన్ని ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవలింగం అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్య గుండిమెడ నాగరాజు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య నాగరాజు మాట్లాడుతూ, నైటింగేల్ ఆఫ్ ఇండియాగా, స్వాతంత్ర్య సమరయోధురాలిగా, కవయిత్రిగా, అఖిలభారత జాతీయ కాంగ్రెస్ తొలి మహిళా అధ్యక్షురాలిగా ప్రసిద్ధి చెందారని నాగరాజు గుర్తుచేశారు.



పీజేఆర్‌నగర్‌కాలనీలో సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

సీసీరోడ్డు పనుల పరిశీలన

హైదర్‌నగర్, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్‌నగర్ కాలనీలో రూ.20 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీసీరోడ్డు పనులు నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. స్థానికంగా ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఈ శ్రావణి, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రవికుమార్, జి.రవి, శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, మహేష్, బషీర్, ఖలీమ్, పుట్టం దేవి, రాజు, శ్రీను కాలనీ వాసులు పాల్గొన్నారు.



శ్మశాన వాటికను శుభ్రం చేయిస్తున్న కార్పొరేటర్

శ్మశానవాటిక శుభ్రం

గచ్చిబౌలి, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): 'ఈ షాబే ఈ బారాత్' పండుగ సందర్భంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్ ఏ-బ్లాక్, మార్తాండ్‌నగర్, అంజయ్యనగర్, న్యూపీజేఆర్‌నగర్‌లోని ముస్లిం శ్మశాన వాటికలను జీహెచ్‌ఎంసీ సిబ్బందితో కొండాపూర్ కార్పొరేటర్ హమీద్‌పటేల్ శుభ్రం చేయించారు. పొదలు, ముళ్లకంపలు, ఎండిపోయిన చెట్లు, ప్లాస్టిక్ వ్యర్థాలను జేసీబీ సాయంతో తొలగించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ, ఏడాదికి ఒకసారి దేవుని వద్దకు చేరిన పెద్దలను తలచుకుంటూ వారికోసం ఉపవాస దీక్షలు చేయడం, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరడం కోసం ఒక రాత్రి మొత్తం ప్రత్యేక ప్రార్థనలు చేస్తామన్నారు. శ్మశాన వాటికకు వెళ్లి వారి సమాధులపై పూలు చల్లి, వారి ఆశీస్సులు తీసుకొని ప్రత్యేకంగా వారిని స్మరించుకోవడమే 'ఈ షాబే ఈ బారాత్' పండుగ ప్రత్యేకత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానికులు షేక్ ఇమామ్, సయ్యద్ ఉస్మాన్, షేక్ జాఫర్, సయ్యద్ హర్షద్, అబ్దుల్ వసీం, సంజు, సంతోష్, సల్మాన్, జహీర్, సాబ్, పాషా భాయ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): జీపీఆర్ఏ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జీపీఆర్ఏ క్వార్టర్స్, యూకో బ్యాంక్‌లైన్, కేంద్రీయవిహార్, ఏపీహెచ్‌బీ కాలనీలో విద్యుత్ సరఫరా ఉండదు. టీఎన్‌జీఓ కాలనీలోత మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు టీఎన్‌జీఓ కాలనీ, రంగారెడ్డి, ఢిల్లీ ఓల్డ్ స్కూల్, కేంబ్రిడ్జి స్కూల్‌లో విద్యుత్ సరఫరా ఉండదు.